


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 168 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 18 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




## విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి

# పెద్దపీట వేస్తున్నాం

2లో

- -ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది
- -దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- -సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- -బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- -విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- -సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- -డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- -పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
- -సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- -కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- -తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- -అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి



హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది.

### తెలంగాణ అంటేనే

## త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

అదే పోరాట స్ఫూర్తితో

కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు

తెలంగాణ భవన్‌లో జాతీయ

జెండా ఎగరేసిన కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్‌ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ,



## దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో

# అతి ప్రధాన ఘట్టం

నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్ భారత్ స్వయం సమృద్ధిని

సాధిస్తోంది ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం తెలంగాణ

విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



హైదరాబాద్, సెప్టెంబర్17(సమయజ్యోతి):

నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.

## మోడీకి జన్మదిన రాష్ట్రపతి శుభాకాంక్షలు

## విషెష్ తెలిపిన పులువురు నేతలు




న్యూఢిల్లీ, సెప్టెంబర్17

(సమయజ్యోతి):

ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శు భాకాంక్షలు తెలిపారు. 'భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీజికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ అసాధారణ నాయకత్వం ద్వారా దేశంలో గొప్ప లక్ష్యాలను సాధించే సంస్కృతిని పెంపొందించారు' అని ముర్ము ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.మోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోడీ త్యాగం, అంకితభావానికి చిహ్నమని, కోట్లాది మంది దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తారని అమిత్‌షా ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలు బర్త్‌డే విషెస్ తెలిపారు. ఆయన ఆరోగ్యంగా, ఆయుష్షుతో ఉండాలని కోరుకుంటూ.. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షు తెలిపారు.

## అమరుల

## ఆశయాలను కొనసాగిస్తున్నాం

## సిద్దిపేటలో జెండా ఎగురేసిన మంత్రి పొన్నం

సిద్దిపేట,సెప్టెంబర్17(సమయజ్యోతి):

తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రత్యేక్య రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం సందర్భంగా సిద్దిపేట జిల్లా వీర బైరాన్ పల్లి అమరవీరుల స్థూపం, చారిత్రాత్మక బురుజు వద్ద ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిపి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఇతర ముఖ్య నేతలతో కలిసి అమరవీరులకు నివాళు లర్పించడం జరిగింది.




## ఓటర్ల జాబితా ప్రక్షాళలను

# స్వాగతిస్తున్నాం

చోరబాటుదారులను కాపాడే

యత్నంలో రాహుల్


మండిపడ్డ కేంద్రహోం

మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్17

(సమయజ్యోతి):

ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు.



# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

మొదటిపేజీ తరువాయి

అరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

## పేదలకు వైద్యం ఆపడం సరికాదు

## ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన

హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):

రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి: కవిత

హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):

తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని తెలంగాణ జాగృతి నేత కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శించారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం రేవంత్ లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో విమోచన దినోత్సవాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో రెచ్చగొట్టడానికి బిజెపి వాళ్లు విమోచన దినోత్సవం జరుపుతున్నారని దుయ్యబట్టారు.



మొదటిపేజీ తరువాయి

# విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం

హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియం తృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి





సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయండి

## నక్సలైట్లతో చర్చలు జరపాల్సిందే : బివి రాఘవులు

సంగారెడ్డి,సెప్టెంబర్17(సమయజ్యోతి):

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని మొదటి నుంచి సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు. నిన్న నక్సలైట్ల పేరుతో బయటికి వచ్చిన లేఖ నిజమా...?కాదా అన్నది పక్కన పెడితే సమస్యకు పరిష్కారం చర్చల ద్వారానే అవుతుందని ఆయన పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో వీర తెలంగాణ రైతాంగ పోరాట బహిరంగ సభ ఏర్పాటు- చేశారు. బహిరంగ సభలో పాల్గొన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపేసి నక్సలైట్లతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరిపే అర్హత కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు లేదని ఆయన మండిపడ్డారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమన్నారాయన. తెలంగాణ సాయుధ పోరాటంలో అసలు బీజేపీ పార్టీ లేనేలేదన్నారు. బీజేపీ విమోచనం పేరుతో మోసం చేస్తుందని.. బీజేపీ, నైజాం విధానాలు ఒక్కటే...ఇద్దరు బ్రిటిష్ వారికి ఏజెంట్లు-గా పని చేశారన్నారు. సాయుధ పోరాటంలో ఆర్ఎస్ఎస్, ఇఓ పార్టీల నుంచి ఒక్కరైనా ఉన్నారా...ఆనాడు నైజాం భూ స్వాములని ప్రోత్సహిస్తే ఇప్పుడు కార్పొరేట్ శక్తుల్ని బీజేపీ ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏసిబికి చిక్కిన తహసిల్ ఉద్యోగులులంచం తీసుకుంటుండగా పట్టివేత

ఖమ్మం,సెప్టెంబర్17(సమయజ్యోతి):

మరో ముగ్గురు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలానికి చెందిన తహసీల్దార్‌తో పాటు- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డాటా ఎంట్రీ- ఆపరేటర్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ తహసీల్ కార్యాలయంలో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్ కోసం తల్లాడ తహసీల్ కార్యాలయాన్ని సంప్రదించిన బాధితుడిని అక్కడి అధికారులు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం తహసీల్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేషర్ శివాజీ రాథోడ్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టు-బడ్డాడు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న తహసీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మాలోత్ భాస్కర్‌రావును ఏసీబీ అధికారులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. వీరిని వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటా

## వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):

నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ గద్దె దించడంలో యువత పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని అమరవీరుల సాక్షిగా చెప్తున్నానని, సిటీ- సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ వస్తానని తమ నిరసనలకు మద్దతిస్తానని తెలియజేశారు. నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తెలంగాణకు అన్యాయం జరగవద్దనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

## జనం కూడా కెసిఆర్ రాక కోసం చూస్తున్నారు

## రీజిలన్ రింగ్ రోడ్డులో అలైన్ మార్పు కుంభకోణం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):

జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక పక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు..

# కిసాన్ నగర్ లో ప్రజా పాలన దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో బుధవారం ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. సచివాలయ కార్యదర్శి రేణుకాదేవి జాతీయ జెండా ఎగురవేశారు. నిజాం నిరంకుశ పాలన విముక్తి రోజు కావడంతో తెలంగాణ వాసులకు స్వాతంత్రం వచ్చింది ఈ రోజేనని ఆమె గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులు షేక్ రహీముద్దీన్, కపిల్, రవీందర్, రామ్ చందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల నరేష్, భూపతి రెడ్డి, గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అశోక్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మనోహర్, సభ్యులు, గ్రామస్తులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారము తాసిల్దార్ రామచంద్రం, ఎంపీడీవో లచ్చాలు, ఎస్సై సిహెచ్ గణేష్, సెర్ప్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ కార్యానిర్వాహణాధికారి రమేష్, మార్కెట్ చైర్మన్ తలారి రాణి నరసింహులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, తంగళ్ళపల్లి మండలం బదనపల్లి వృద్ధాశ్రమంలో ఐసిడిఎస్ అధికారిణి వి.అరవింద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.






# ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారము ఆలయ చైర్మన్ ఓరుగంటి తిరుపతి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ధ్వజారోహణ స్వామివారికి అభిషేకము ధూపదీప నైవేద్యాల సమర్పణ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డాక్టర్ చింతాజు రాజారాం, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నర్మాల సద్గుణ చారి, కార్యదర్శి కల్వకోట రాజు, చింతోజు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మ దిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 17 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండల కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సోనాల మండలంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్, మాజీ దక్షిణ మధ్య రైల్వే నెంబర్, జి వి రమణ సీనియర్ నాయకుడు సుభాష్ సూర్య, యువ నాయకుడు జాదవ్ పవన్ , మానాల శేఖర్, రంజిత్ హరీష్ ,పోతన్న, రమేష్ గంగాధర్ శ్రీకాంత్, బండారి మురళి, సంతోష్, మారుతి,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# మౌలిక వసతులు కల్పించాలి

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నీరు నిలిచి ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. ఈ కాలనీలో సీసీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో కావలసిన అన్ని వసతులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపీడీఓ శశికళ, శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ పాల్గొన్నారు.



# యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారము యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, బీసీ కుల సంఘాల నాయకులు జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతో, భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



# బిజెపి తెలంగాణ విమోచన దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారము బిజెపి మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంలో భాగంగా జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి,మహేశ్వరీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, ఏళ్ల గిరి, చిట్నేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్, జిల్లెల్ల మల్లేశం, మీస శంకర్, పప్పుల శ్రీకాంత్, దీటి సత్యం, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, గుండవేణి తిరుపతి, బెదుర ప్రశాంత్,వరి వెంకటేష్, కమిటీకారి పద్మ,వకనకయ్య, ఒరగంటి సత్యం, బుర్ర శ్రీనివాస్,వరమేష్, శివ, పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి సబ్జెక్టులపై పట్టు సాధించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు.



# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 17.**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం గొల్లమాడ గ్రామం లో ఇటీవల దేవుళ్ళ శంకర్ ఈ నెల 4/09/2025 అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ మరణించడం జరిగింది,. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌవుతున్న కుటుంబానికీ ఆదుకోవాలని ముధోల్ మరియు బెల్లంపెల్లి లో చదువుకున్న స్నేహితులు తల ఇంతా పోగేసి అందరూ కలసి బుధవారం అతని ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి అతని కుటుంబానికి అండగా నిలబడాలని 70000 వెయ్యిల రూపాయలు ఆర్థిక సాహాయం అందించడం జరిగింది. భవిష్యత్తు లో శంకర్ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మిత్రులు చుంచు పోశెట్టి, తోట లక్ష్మణ్ , ఎంపీటీసీ సురేష్, తోట లక్ష్మణ్, బండి శీల సాగర్, పంతుల సుభాష్, మైస శేఖర్, బసిండ్ల భాస్కర్, సొన్న గంగాధర్, సోన్న పోశెట్టి పాల్గొన్నారు.



# ఆత్మకూరు లో ఘనంగా ప్రజాపాలన.

## జాతీయ జెండాను ఎగరవేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డి. రహమతుల్లా.



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.**

ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవంను రాష్ట్ర ప్రభుత్వం. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమాల్లో భాగంగా మార్కెట్ యార్డులో జాతీయ పతాకాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహ మతుల్లా ఎగరవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన నిర్వ హిస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమ కోసం అహర్నిశల శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్గొండ శీను,మండల అధ్యక్షుడు పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ఎంపీడీవో శ్రీపాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసులు, అక్షర స్కూల్ దామోదర్. అశోక్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరణ్ లాల్, నాగేష్, సాయి రాఘవేంద్ర, అబ్దుల్, శీను, పండ్ల బుచ్చన్న, ఈర్లదిన్నె శ్రీను. జహంగీర్, అబ్దుల్, అమీర్ పాషా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక


## సంపాదకీయం

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగిం చాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలి పోలీస్ కమిషనర్ సాయి

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో




దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలని నిజామాబాద్ ఎస్పీ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. డి.జేలకు ఎలాంటి అనుమతులు లేవు పూర్తిగా నిషేధం. మండపం వద్ద విధ్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలి. వర్షం సందర్భంగా మండపం పైన పాల్గిన్ కవర్స్ వాడాలి. రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. దుర్గామాత నవరాత్రి విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు. దుర్గామాత నవరాత్రి మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను. దుర్గామాత నవరాత్రి మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై యువతులపై " ఈవ్ టీజింగ్ " జరుగ -కుండా చూడవలెను. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె / డి.జె మిక్సర్స్ / హై ఫిడిలిటి (హై ఫై ) సౌండ్ సిస్టమ్ ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రతలు వహించాలి. కొద్ది మంది ఇండ్లలో గుండె జబ్బులు గలవారు, బి.పి గలవారు, వయసు పై బడిన వృద్ధులు ఉంటారు. మరియు చదువుకునే విద్యార్థులకు ఆటంకము కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సౌండ్ 12 డేసిబుల్ దాటి ఉండరాదు. విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి.ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా డయల్ 100 కు ఫోన్ చేయగలరు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 కు తెలపాలి. ప్రతీ దుర్గామాత మండలి వద్ద ఉదయం వేళలో మరియు రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్లను మండలి వద్ద ఉంచవలెను. పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతీసారి కనబడవలెను. మండపము దగ్గర అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోనవలయును. ప్రతి దుర్గామాత మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. " అపరిచిత " వ్యక్తుల గూర్చి సమాచారం తెలియజేయాలి. మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి. దుర్గామాత నవరాత్రి మండలి మొక్క పూర్తి వివరములు, నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి, ఏ మార్గం ద్వారా వెళ్తారనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలువండి. దుర్గామాత ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను.మేకలు, ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి. దుర్గామాత మండలి వద్ద పూజా కార్యాక్రమంలో "క్యూ" పద్దతి పాటించాలి. " బారికేడ్లను " విధిగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరుతో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఫ్లడ్ లైట్లను మాత్రమేవాడాలి. దుర్గామాత మండలి వద్ద ఏప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ,రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి, మరియు ఫైర్ బాల్స్ సమకూర్చుకోవాలి. యువకులు కోపతాపాలకు వెళ్లకుండా " సంయమనం పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎటువంటి " రూమర్స్" (పుకార్ల) ను నమ్మరాదు. ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర " పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడింది. సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను వ్రాసి పెట్టు కోనగలరు. నిర్వాహకులు మండపాల దగ్గర వచ్చే భక్తులను " క్యూ " లో నిలబెట్ట వలెను. వారి వాహానాలను పద్ధతి ప్రకారంగా పార్కింగ్ చేయించవలెను. దుర్గామాత మండలి భక్తులు నిర్వాహకులు మద్యపానానికి దూరంగ ఉండవలెను. దుర్గామాత మండలి వద్ద" పేకాట ఆడరాదు.దుర్గామాత ఉత్సవాలలో "టపాసుల " నిషేదం గలదు. నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని (రథాన్ని) " క్యూ" లో ఉండే విధంగా చర్యలు తీసుకోగలరు. ప్రతీ రథానికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనం రోజు వీలయినంత వరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవాలి. ఎక్కువ జనసమూహం ఉన్నప్పుడు "దొంగతనాలకు" ఆస్కారము ఎక్కువగా ఉంటుంది. కాబట్టి చిల్లర దొంగల పై జాగరూకత వహించాలి. నిమజ్జనం రోజు భజన కార్యక్రమం చేసేవారు సంబంధిత దాన్ని అనుకరిస్తూ భక్తి భావంతో మెలుగవలెను. పర్మీషన్ తీసుకొనవలెను. నిమజ్జనం రోజు వారి వారి అను కూలనుసారం " బావులలో చెఱువులలో, కాలువలలో లేదా గోదావరిలో మొదలగు చోట్ల వేసేటప్పుడు పెద్దవారు మాత్రమే ముందుకు వెళ్లి విగ్రహన్ని వేయాలి. ప్రత్యేకంగా ఈత వచ్చిన వారు ఉండవలెను. పోలీస్ వారి సూచనల మేరకు నిమజ్జనం చేయవలను. నిమజ్జనం రోజు కొన్ని ప్రాంతాలలో చిన్న పిల్లలు వెల్లడం జరుగుతుంది. అలా కాకుండా ప్రతీ దుర్గామాత నిమజ్జనం చేసే రోజు తప్పక పెద్దవాళ్లు ఉండవలెను. ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా వెళ్లి జాగ్రత్తగా ఇంటికీ చేరు కోవలెను.కొన్ని మారుమూల గ్రామాలలోని ప్రజలు గ్రామ శివారులో గల చెఱువులో లేదా నీటి గుంతలలో దుర్గామాత నిమజ్జనం చేయాడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వాటిలో గతంలోనే " ప్రొ క్లేన్స్ " ద్వారా పెద్ద పెద్దగా మట్టిని తీసివేయడం వలన అక్కడ నీరు ఎక్కువగా నిల్వ ఉన్నా కాని కొద్దిగా ఉన్నట్లు కనబడును. కావున ఇటువంటి ప్రదేశాలలో సంబందిత పెద్ద వారు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరానుకూలంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనంచేసే సమయంలో ఎవ్వరు కూడా విన్యాసాలు చేయకూడదు. సెల్ఫోన్తో సెల్ఫీలు దిగవద్దు. దుర్గామాత విగ్రహం తీసుకొని వచ్చే రోడ్డులో కాని దుర్గామాత విగ్రహం తీసుకొని వెళ్లే రూటులో కాని ఎంత ఎత్తు గలదో అట్టి దారి పొడవున ముందుగానే చూసుకోవాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరుగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు పాటించవలెను. ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడు సహకరించాలని సూచించారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నూకల లింగయ్యకు ఘనంగా అభినందన సభ

భూపాల్ పల్లి సమయ జ్యోతి ప్రతినిధి

2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చిట్యాల మండలము జడ్పీహెచ్ఎస్ జడల్ పేట ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న నూకల లింగయ్యకు ఘనంగా పాఠశాల ఆవరణలో అభినందన సభను ఏర్పాటు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంతి తెలిపారు ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగురి సుబాకర్ రెడ్డి కుసునపు కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ ఒక సద్గురువుకు ఉండవలసిన అర్హతలు అన్ని నూకల లింగయ్యకు ఉన్నాయని అతని క్రమశిక్షణ అంకితభావం సమయపాలన ఈ లక్షణాలతో భవిష్యత్తులో జాతీయస్థాయి అవార్డును కూడా అందుకోగలుగుతారని రేగురి సుబాకర్ రెడ్డి ఆకాంక్షించారు మరోక ఆత్మీయ అతిథి కొడెపాక రఘుపతి మండల విద్యాధికారి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది మాట్లాడుతూ చదువు మరియు క్రీడలు విద్యార్థి అభివృద్ధికి దోహదపడతాయని మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లింగయ్య లిఖిత దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్ సూదం సాంబమూర్తి. కామిడీ సతీష్ రెడ్డి కానుగుల రఘుపతి నక్క తిరుపతి మహేందర్ భాస్కర్ సదయ్య సుధాకర్ రఘుపతి కామెడీ రత్నాకర్ రెడ్డి కార్యదర్శి బొద్ది రెడ్డి దేవేందర్ రెడ్డి కర్రు ప్రతాప్ రెడ్డి



నల్ల నరేష్ రెడ్డి లింగ రావు గుడి మల్లా రెడ్డి బాపు నరేష్ కంచర్ల నర్సి రెడ్డి రమణ రెడ్డి మదు పావని శరత్ బాబు లక్ష్మి లావణ్య రజిత సి ఆర్ పి తిరుపతి నరేష్ బండి ప్రసాద్ గాజర్ల శ్రీనివాస్ స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో మొత్తం 57 ఇండ్ల నిర్మాణానికి మార్క్ ఔట్ చేశారు. బేస్మెంట్ లెవెల్ లో 10, గోడల దశలో 10, స్లాబ్ దశలో 20 ఉన్నాయని, 17 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తీసుకెళ్లారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ అభినందించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకొని రానున్న పండుగకు గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

## : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న లిస్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్‌లి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవాఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబమనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ



పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, నిశ్చయిమిత్ర వాలంటరీలు రిజిస్ట్రేషన్లు చేస్తారని వివరించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతరం పది మందికి టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసి చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణ విలీనం.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

తెలంగాణ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర వహించారని వారి పోరాట ఫలితమే తెలంగాణ భారత దేశంలో విలీనం అయిందని సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు అబ్రహం, రవీందర్ అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవాన్ని పట్టణంలోని సిపిఐ జండా కట్ట వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్రహం,రవీందర్ అమరవీల చిత్రపటాలకు పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు లేకపోతే నేటి వరకు తెలంగాణకు విముక్తి లేదని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం కొరవడిందని మోడీ పాలనలో దేశం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ప్రమాదంలో పడిందని ఆరోపించారు. బిజెపి పరిపాలన తెలంగాణ రజాకారుల పరిపాలన తలపిస్తుందని ఆరోపించారు. రైతులలు గిట్టుబాటు ధర లేక యూరియా లేక అవస్థ పడుతున్నారని యూరియా సకాలంలో అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను నిర్మించి పాలక ప్రభుత్వాలను సమస్యల పైన వెంటాడుతూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, శ్యాంసుందర్, గీత, లక్ష్మీనారాయణ ఇజ్రాయిల్, రఘు, కుమార్, సౌలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జక్రాన్పల్లి జిపిలో ప్రజాపాల దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ప్రజా పాలన పురస్కరించుకొనిజక్రాన్పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సతీష్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిపి సెక్రెటరీ గంగాధర్, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సొప్పరి వినోద్, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి మాజీ ఎంపిటిసి గడ్డం గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, మాజీ వైస్ ఎంపీపీ జితేందర్, మాడవీరి శంకర్, నట్ట తిరుపతి ఆశా వర్కర్స్, మహిళా సంఘం వివోలు, జిపి సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాపాలన దినోత్సవం.. జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం దేశంలో ఐక్యమై, 78వ వసంతం అడుగు పెట్టామని, అభివృద్ధి పథకాల పై వివరించారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై, 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజున తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా నిర్వహించు కుంటున్నాం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ 09/12/2023న కొలువుదీరింది. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించింది. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# మోడీ జన్మదినం..

## భవాని స్వాములకు అన్నదానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో భవాని స్వాములకు బిక్ష నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయురారోగ్యాలతో ఉంటూ వారి పాలన లో మన దేశం విశ్వగురువుగా నిలవాలని భవాని స్వాములు దీవెనలు అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంబటి నవీన్, ప్రధాన కార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, కిషన్ మోర్చా అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, జిల్లా నాయకులు తోట చిన్నయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు శేరియాల కార్తీక్, మండల నాయకులు లింగ గౌడ్, రాకేష్, ఠాకూర్ రాము, తోట నవీన్, రాజేందర్, దుడ్డెల దేవేందర్, ఉట్నూర్ రాంకిషన్, ఆరెపల్లి రవీందర్, బూర్గు భోజందర్, మగ్గిడి లింగం, భవాని స్వాములు అర్కరి గంగాధర్, గంజిగిరి సతీష్, జక్క నాని, దిలీప్, పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారము జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. హైదరాబాద్ ను నిజాం చేరనుండి విడిపించి తెలగాణలో విలీనం చేసిన రోజును జరుపుకుంటున్నామని, నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడటం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన జరుగుతుందని, ప్రజలకు ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు యాదగిరి, జెండా గుడి చైర్మన్ ప్రమోద్, మార్కెట్ కమిటీ మెంబర్ ఈసా, మాజీ కార్పొరేటర్లు కుద్దుస్, రాజేంద్ర ప్రసాద్, నరేందర్ గౌడ్, శ్రీశైలం, ముఖ్క పటేల్, నరేంద్ర సింగ్ పాల్గొన్నారు



# స్వస్త్ నారీ సశక్తి కుటుంబ అభియాన్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ




బాల్కొండ మండలం కిసాన్ నగర్ పీహెచ్సీ లో బుధవారం స్వస్త్ నారీ సశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పీడియాట్రిక్ డా. శివశంకర్ ఆధ్వర్యంలో 60మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారి చికిత్స కోసం మందులు పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ, సకాలంలో వైద్య సాయం, సమాజ సంక్షేమ బలోపేతం లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేపట్టే వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని డా. స్రవంతి అన్నారు. కార్యక్రమంలో డా. యశ్వంత్, సీహెచ్ఓ హరనాథ్ గౌడ్, సూపర్ వైజర్లు మధుమతి, మేరమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ వీరయ్య గౌడ్, ఫార్మసిస్ట్ రవి కుమార్, నర్సింగ్ ఆఫీసర్లు జ్యోతి, సరలా రాణి, బాలమని, రేష్మ, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**


బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలల్లో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై శైలేందర్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ భాను ప్రకాష్,ఎఓ లావణ్య, ఎంఈఓ బట్టు రాజేశ్వర్ జాతీయ పతకాలను ఆవిష్కరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



# కలెక్టరేట్లో ప్రజా పరిపాలన దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 17.**

తెలంగాణ రాష్ట్ర పరిపాలన దినోత్సవ వేడుకలు బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమం పోలీసుల గౌరవ వందనంతో ప్రారంభమైంది. అనంతరం చైర్మన్ రాజయ్య జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతం మరియు తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించబడింది.తన ప్రసంగంలో చైర్మన్ రాజయ్య మాట్లాడుతూ, జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు కొత్త ఉత్సాహంతో పని చేయాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన వారికి ఆర్థిక సాయ పత్రాలను పంపిణీ చేశారు. చైర్మన్ రాజయ్య, జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఎస్పీ డాక్టర్ జె. జానకి శర్మిలలతో కలిసి 'స్వచ్ఛోత్సవ %-% పక్షోత్సవ' ప్రచారానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. పాల్గొన్న వారు స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు.



# బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మెర్వ రాజు



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ మెర్వ రాజు నారాయణ పేట జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశల శ్రమిస్తున్న మెర్వ రాజును పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డి. కె. అరుణమ్మ జిల్లా కమిటీలో సముచిత స్థానం కల్పించారు. మెర్వ రాజు జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు క్యామ భాస్కర్, మెర్వ అనిల్, రాకేష్ శెట్టి, వాటర్ శ్రీను, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, కొంగరి కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

# విశ్వకర్మ జయంతి.. కార్యవర్గం ఏర్పాటు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం విశ్వబ్రాహ్మణ మనుమయ ఐక్య సంఘం గౌరవ అధ్యక్షులు రుద్రోజు రమేశ్ చారి, అధ్యక్షుడు విశ్వనాథం బాలస్వామి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. విశ్వకర్మ దేవత మూర్తి కి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రుద్రోజు రమేష్, అధ్యక్షులుగా విశ్వనాథం బాలస్వామి, ఉపాధ్యక్షులుగా దుంపేట నరసింహాచారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామోజు నరసింహ చారి, సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి లక్ష్మణ్, కోశాధికారిగా తిప్పరపు శంకరయ్య, సలహాదారుగా కొత్తపల్లి నారాయణాచారి లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.



# వరద బాధితులను ఆదుకుంటాం

## : ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 17.**

ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్ వాడి విద్యార్థులకు పలకలు, ప్లేట్లు పంపిణి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణం 9వ వార్డులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ, జన్మదిన సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి అంగన్ వాడి సెంటర్ విద్యార్థులకు పలకలు, ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మంగ అనిల్, బాబు రెడ్డి, క్యామ భరత్, అరవింద్ రెడ్డి, వంశీ, అజయ్ రెడ్డి, తిరుపతి రెడ్డి,హన్మంత్ రెడ్డి, టైలర్ రామూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రములో బుధవారం ఆలయ చైర్మన్ ఓరుగంటి తిరుపతి ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఓరుగంటి పద్మకళ, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఓరుగంటి స్వాతి, పొనగంటి స్వాతి, ఒరగంటి శివకుమార్ లను ఘనంగా సన్మానించి, అభినందించారు.



# శ్రీ విజేత లో ప్రధాని మోదీ పుట్టినరోజు .

**తాళ్లపూడి, సమయ జ్యోతి సెప్టెంబర్ 16**

గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోదీ 75 వ పుట్టినరోజు కార్యక్రమాన్ని శ్రీ విజేత హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కేక్ కటింగ్ చేసి ప్రధాని మోదీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు . కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్, అకడమిక్ ఇంచార్జ్ కె కరుణ, ఉపాధ్యాయులు వెంకట్, విజయ్, గంగారత్నం, సలోమి, సాయి, మేరీ కిరణ్మయి, చంద్ర మాలిక, చంద్రిక పాల్గొన్నారు.




# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. ఐకెపి కార్యాలయంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఏపీఎం గంగారం, సీసీలు సాయన్న నవీన్ కుమార్, సుష్మ, స్వరూప, కంప్యూటర్ ఆపరేటర్ యోగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా**

అమరచింత పట్టణంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విశ్వకర్మ ప్రెసిడెంట్ వడ్ల గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విశ్వకర్మలు అయిన ప్రొఫెసర్ జయశంకర్, అమరుడు శ్రీకాంతాచారి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మ లు వృత్తి పనులు లేక ఆర్థికంగా వెనుకబడినారు తెలంగాణ ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, చంద్రశేఖర చారి, దాసరపల్లి బ్రహ్మం, వడ్ల బ్రహ్మం వడ్ల నాగరాజు, కమ్మరి వెంకటేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి పాట ఆవిష్కరణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న ప్రాధాన్యత మరియు మహిళా శక్తి పథకం పై డి. ఆర్ డి ఎ కల్చరల్ కో ఆర్డినేటర్ ఆష్ట గంగాధర్ రచించిన పాటను ఈరోజు ప్రజా పాలన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి సీపీ సాయి చైతన్య, పిడి డి ఆర్ డి ఎ సాయి గౌడ్ మరియు రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గడుగు గంగాధర్ నూడా చైర్మన్ కేశవేణ, మానాల మోహన్ రెడ్డి రాజిరెడ్డి కవితారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్యం కోసం స్వస్థ నారి సశక్తి పరివార్అభియాన్ కార్యక్రమం ప్రారంభం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

మహిళల ఆరోగ్యం పెంపొందించుట కోసం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వస్థనారి సశక్తి పరివార్ కార్యక్రమం ఈరోజు 17వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ చేతులమీదుగా ప్రారంభించినట్లు కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వినయ్ కృష్ణారెడ్డి తెలియజేశారు. స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ అనే ఈ నూతన కార్యక్రమం ఈరోజు నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతుందని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ , జిజిహెచ్ సూపర్డెంట్ శ్రీనివాసరావు,డి సి హెచ్ ఎస్ శ్రీనివాస ప్రసాద్, ప్రోగ్రామ్ అధికారులు జిల్లా అధికారులు వైద్య సిబ్బందిహాజరయ్యారు.

తదనంతరం పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ దుబ్బా నందు స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ చేతులమీదుగా ప్రత్యేక వైద్య నిపుణుల ఆరోగ్య శిబిరం ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే స్వస్థ నారి సశక్తి పరివార్

అభియాన్ కార్యక్రమమని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమ వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు కావున నిజామాబాద్ పట్టణంలోని మరియు జిల్లాలోని మహిళలందరూ ఈ కార్యక్రమ%శీ%లోని వైద్య సేవలను ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ వినయ్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి ప్రత్యేక వైద్యుల శిబిరాలకు తరలించాలని, ఇంకా ఉన్నతమైన ఆరోగ్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు, మహిళా శిశు సంక్షేమ శాఖ, మెప్మా, డి ఆర్ డి ఏ కు చెందిన మహిళలు ఈ ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరాలను పెద్ద మొత్తంలో ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.. ఈ శిబిరంలో మహిళలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఎత్తు, బరువు, బిపి,షుగర్,

హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఇందు , చర్మవ్యాధి నిపుణులుడాక్టర్ అవంతిక , పిల్లల వైద్య నిపుణులుడాక్టర్ అజయ్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్ , చెవి ముక్కు గొంతు వ్యాధి నిపుణులుడాక్టర్ నాగ నాయక్ , లాంటి ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు ఆప్తాల్మిక్ ఆఫీసర్ లక్ష్మీనరసయ్య కంటి పరీక్షలు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. ఇంకా ఈ శిబిరంలో ఆయుష్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరిగింది. అదేవిధంగా మాత శిశువు ఆరోగ్యం, జీవనశైలి వ్యాధులు కీటకజనిత వ్యాధులు ఆహారపు అలవాట్లు వ్యాధుల నియంత్రణ తీసుకోవలసిన జాగ్రత్తలు యోగా ప్రాణాయామం మొదలగు విషయాలపై అవగాహన కలిగించడం జరిగింది.

ఈరోజు జిల్లా వ్యాప్తంగా మొత్తం 10 ప్రత్యేక వైద్య నిపుణుల ఆరోగ్య శిబిరాలను నిర్వహించినట్లు అవి ప్రధానంగా యూపీహెచ్సీలు దుబ్బా, పానుగల్లి, రాకాసిపేట్, పీహెచ్సీలు డొంకేశ్వర్, కమ్మర్పల్లి, కిసాన్ నగర్, మాక్లూర్, సి హెచ్ సిలు ఆర్మూర్ , కోటగిరి,నవీపేట్ నందు ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను





నిర్వహించి రోగులను పరీక్షించి చికిత్స అందించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 29 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉప కేంద్రాలలో సాధారణ ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరిగింది ఈ శిబిరాల్లో రోగులను పరీక్షించి చికిత్స అందించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్య క్రమం ఆధ్వర్యంలో 15 టీములు 15 పాఠశాలలో 1706 విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం జరిగింది. నెలసరి శుభ్రత కోసం1580 మంది కిషోర బాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినట్లు తెలియజేశారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కౌంటర్ ద్వారా ఆరోగ్యశ్రీ సేవలను వివరించడమే కాకుండా టీబీ వ్యాధి కోసం పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం మరియు అంగన్వాడీ టీచర్ క్షేత్రస్థాయిలో మొబిలైజషన్ చేయాలని అంగన్వాడీ సిబ్బంది అందరూ మహిళల కోసం చేసే ప్రత్యేక పరీక్షల్ని చేయించుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింతియాన్ మావి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, జి జి హెచ్ డాక్టర్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పిఓ డా. రాజు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంజన, డిటిసి ఓ డాక్టర్ దేవి నాగేశ్వరి, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుసేన, స్థానిక కార్పొరేటర్ ప్రవల్లిక శ్రీధర్, డి ఎం ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, ఆయుష్ ప్రోగ్రామ్ అధికారి గంగాధర్ గారు,డి ఈ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ తిరుపతిరావు,డిపిఓ విశాల, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, స్వామీ సులోచన దుబ్బా గౌతమ్ నగర్ సిఎస్ కాలనీ పట్టణారోగ్య కేంద్రాల పర్యవేక్షక సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 17 :**

భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై, భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.నర్సయ్య, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగాధర్, విశ్వకర్మ కులాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.



# మోడీ జన్మదిన వేడుకలు.. పండ్లు పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు, వేంపల్లి పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పండ్లు, పెన్నులు పంపిణీ చేశారు. తెలంగాణ దినోత్సవం లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోతమొల్ల వెంకట్, నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి బోతమొల్ల నరేష్, బూత్ అధ్యక్షులు, అమ్మక్కపేట కిషన్, ద్యాగ మనోజ్ పాల్గొన్నారు



# నారి శక్తివంత కుటుంబ అభియాన్

## ప్రారంభం కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

బుధవారం రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద మండల్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ నారీ శక్తివంత కుటుంబ అభియాన్ అనే నినాదంతో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రాన్ని స్థానిక రామచంద్రాపురం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హాస్పిటల్ డాక్టర్ కల్పన మరియు వారి సిబ్బందితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈనెల 17-09-2025 నుంచి 02-10-2025 వరకు మహిళలకు ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడం ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చూడడం ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం ఇదే వికసిత అని తెలిపారు మహిళల ఆరోగ్య సంరక్షణ గర్భిణీ స్త్రీలు బాలింతలు యువతులలో రోగ నిర్ధారణ పోషకాహార లోపం నివారణ అనీమియా తగ్గింపు శానిటేషన్ మెన్స్ట్రుయల్ హైజీన్ పై అవగాహన ఆరోగ్య సేవలకు అందుబాటు పెంపు మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం ఆరోగ్యవంతమైన తల్లి ఆరోగ్యవంతమైన పిల్లలు కుటుంబం సమాజం శక్తివంతం కావడమే లక్ష్యం అని కార్పొరేటర్ అన్నారు



# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు అందిద్దాం...

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**

మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో మరియు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బుధువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చరిత్ర, సాయుధ పోరాటం, హైదరాబాద్ రాష్ట్ర చరిత్రను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా 1948 సెప్టెంబర్-17 ప్రత్యేకత, 2014 జూన్-2 ప్రత్యేకతను వాటి పర్యవసానాలను విద్యార్థులకు వివరించి అమరుల త్యాగాలను, భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని కొనియాడారు.

# పర్యాటకులను ఆకర్షించేలా మినీ ట్యాంక్ బండ్ ను తీర్చిదిద్దాలి :కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై సమీక్ష



**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 17:**

పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ ప్రదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మినీ ట్యాంక్ బండ్ తో పాటు న్యాల్ కల్ రోడ్ ఆర్టీసీ డిపో-2, పద్మానగర్, గౌతంనగర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అనువైన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ఆహ్లాదకర వాతావరణం, ఉద్యానవనం, చిన్నారుల కోసం ప్లే జోన్ తదితర వసతులు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న బాక్స్ క్రికెట్ ను వినియోగంలోకి తెచ్చేందుకు వీలుగా దీని నిర్వహణను ప్రైవేట్ వారికి వేలంపాట ద్వారా కేటాయించాలని ఆదేశించారు. రఘునాథ చెరువులో బోటింగ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ మడిగెలకు పూర్తి స్థాయిలో అద్దె వసూలు చేయాలని, ప్రస్తుతం ఇందులో ఉంటున్న వారు అద్దె చెల్లించకపోతే వారి ఒప్పందాన్ని రద్దు చేసి కొత్త వారికి మడిగెలు అద్దెకు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరుతుందని అన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా పచ్చదనాన్ని పెంపొందిస్తూ, మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అన్నారు. అనంతరం పద్మానగర్, న్యాల్కల్ రోడ్, గౌతంనగర్ లలో చేపట్టనున్న ఇంజనీరింగ్, రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన ప్రదేశాలను కలెక్టర్ సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. గౌతంనగర్ లో మంచినీటి ట్యాంక్ కు మరమ్మతులు జరిపించాలని, ట్యాంక్ చుట్టూ నీరు నిలువ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ సమీక్ష**

నిజామాబాద్ నగర పాలక సంస్థ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారం రోజుల క్రితం నిర్వహించిన సమీక్ష సందర్భంగా చేసిన సూచనలను పక్కాగా పాటిస్తున్నారా, ఏమేరకు ప్రగతి సాధించారు అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరులో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే రెవెన్యూ విభాగం పనితీరులో మార్పు కానరాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మ్యుటేషన్ లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించినప్పటికీ ఎందుకు అలసత్వం వహిస్తున్నారని రెవెన్యూ విభాగం అధికారులను నిలదీశారు. ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులే సంబంధిత పోర్టల్ ద్వారా మ్యుటేషన్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా నేరుగా నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకుంటే, వారి దరఖాస్తులను కూడా రెవెన్యూ విభాగం అధికారులు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. పన్ను వసూళ్లు, మ్యుటేషన్ తదితర ప్రక్రియలు అన్నీ పూర్తి పారదర్శకంగా జరగాలని, జాప్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీ కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

పన్ను వసూళ్లు వంద శాతం జరగాలని, భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమద్ధీకరణ ప్రక్రియలను వెంటవెంటనే చేపడుతూ నగర పాలక సంస్థకు ఆదాయ వనరులను పెంపొందించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

### ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

**సమయజ్యోతి న్యూస్**

**నిజామాబాద్, సెప్టెంబర్ 17 :**

నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర, నవీపేట, కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బోర్గాం (పి) ఉన్నత పాఠశాల, డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# గత పది ఏండ్ల బి ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

## బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు చర్చలకు సిద్ధమా.....

### విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా**

గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి 20 నెలలో అభివృద్ధి చేసి చూపించమన్నా కాంగ్రెస్ నాయకులు..మండల కేంద్రంలోని శ్రీ క్షీరాలింగేశ్వర స్వామి మఠంలో బుధువారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. అధ్యక్షుడు రాజప్ప గౌడ మాట్లాడుతూ మండల కేంద్రానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని అని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ధర్నా చేశారు. 10 సంవత్సరాల్లో ఏ ఒక్క గ్రామానికైనా బీటీ రోడ్డు గానీ సిసి రోడ్డు కాను మంజూరు చేశారా అని ప్రశ్నించాడు. గతంలో మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి మేము ఏమైనా అడ్డుకున్నామా మీరు ఇప్పుడు అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకుంటున్నారు అని అన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి శ్రీనివాస్ రెడ్డి,రవి పాటిల్ మాట్లాడుతూ మండలాన్ని పరిపాలించిన నాయకులు మండల కేంద్రానికి ఏం అభివృద్ధి చేశారు సూటిగా చెప్పాలని బిజెపి, బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు.మండలంలోని ఏ ఒక్క గ్రామానికి అయినా డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేశారని సూటిగా ప్రశ్నించారు. మా కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు పేరుతో ఐదు లక్షల రూపాయలను ఇస్తున్నామని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చినట్లు నిరూపిస్తే మేము రాజకీయం నుంచి తప్పుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మీరు నిరూపించకుంటే బిఆర్ఎస్ బిజెపి నాయకులు రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని అన్నారు. అదేవిధంగా మండల యువజన అధ్యక్షుడు షేక్ సరఫరాజ్ మాజీ యువజన నాయకుడు పల్లె సురేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, అదే విధంగా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద 6000 తోపాటు బోనస్ కూడా మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తహసీల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ కార్యాలయంకు సొంత భవనాలు లేకపోవడం ప్రజలకు నష్టం కలిగించింది అన్నారు.అలాగే రైతుల భూములు శేషాద్రి కంపెనీకి ఇచ్చి రైతులు నష్టపోయారు తప్ప బీఆర్ఎస్,బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యేతో కలిసి లాభాలు పంచుకుని మౌనం వహించారు. సత్యసాయి త్రాగునీటి పథకం ఇంకా కొనసాగు తున్నప్పటికీ, పైప్‌లైన్ సమస్యల్ని రాజకీయ లాభం కోసం వాడుకుంటు న్నారు.కరోనా సమయంలో ట్రైన్ స్టాప్‌లు తీసివేసి ఇప్పుడు మళ్లీ ఒక్క ట్రైన్ స్టాప్ తెచ్చుకొని బీజేపీ నాయకులు పాలాభిషేకాలు చేసుకోవడం హాస్యాస్పదం అని అన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంలో ఉందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు నిర్మాణంలో ఉన్నాయి.కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని అన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, పల్లె సురేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,విజయప్ప గౌడ,మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ, కృష్ణమూర్తి,సోమ సంతోష్ ,మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్,ప్రభాకర్ రెడ్డి, రవి పాటిల్,రాకేష్ , సంతోష్ పాటిల్ ,మారెప్ప , గౌరప్ప , సిద్రం ,ప్రతాప్ , తిమ్మప్ప , షేకప్ప గౌడ , గుండల్ అంజేయులు , జవహర్ లాల్, మహదేవ్ , షకీరప్ప , యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అంబ్రెష్ గౌడ , రాచప్ప , జి శరన్ , చందు , చెట్టి మహదేవ్ , తదితరులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, సోషల్ మీడియా టీమ్ సభ్యులు, మీడియా ప్రతినిధులు కూడా హాజరయ్యారు.



# లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



నిర్ణయించిన లక్ష్యం మేరకు హౌసింగ్ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై ఆ శాఖ అధికారులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లోబుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని ఆయా మండలాల వారీగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలపై ఆరా తీశారు. జిల్లాకి ప్రభుత్వం 10234 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5308 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 2549 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 618 గోడల దశ వరకు, 285 ఇండ్లు రూఫ్ వరకు, 2 ఇండ్ల నిర్మాణం పూర్తి జరిగాయని మిగిలినా ఇండ్ల వివరాలు ఆన్లైన్ చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలకు కేటాయించిన ఇండ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. సంబంధిత ఏఈ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయిస్తున్న అధికారులను అభినందించారు. మిగతా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు పూర్తి సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొన్ని మండలాల్లో నిర్మాణాల్లో వేగం పెంచాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి ప్రైస్ కమిటీ ద్వారా ధరలు నియంత్రించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**



ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం లేదని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు తన పెద్ద కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 19న ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు కార్యకర్తలు నియోజకవర్గం ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు ఈ నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కోరారుకుల మతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు నియోజకవర్గ ప్రజల అభిమానం ఆప్యాయత ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు

# జడ్పీ లో ప్రజా పాలన దినోత్సవం..

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీఈఓ సాయన్న, సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మందమర్రి మున్సిపల్, తాసిల్దార్ కార్యాలయాలలో జాతీయ జెండా ఎత్తి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించు కున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు కలిసి మున్సిపల్ కార్యాలయం నుండి జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి చౌరస్తాలో ప్రజలందరి సమక్షంలో మన పట్టణ అభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మంచినీటి సరఫరా, సురక్షిత వాతావరణం పై చేసే పనులపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు మాట్లాడుతూ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మనం ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. బలమైన పౌర సదుపాయాలు, పక్కా రోడ్లు వంటి మొదలగు రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారంతో వీటిని విజయవంతంగా అమలు చేస్తున్నామని మనమందరం కలిసి పనిచేస్తేనే పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దగలమని అన్నారు.



# ఉపాధి కూలీల బకాయి డబ్బులు చెల్లించాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

నాలుగు నెలలుగా పేరుకుపోయిన ఉపాధి హామీ కూలీల బకాయి డబ్బులు చెల్లించి, దసరా పండుగ సందర్భంగా కూలీల కుటుంబాల్లో ప్రభుత్వం సంతోషాన్ని నింపాలని బుధవారము రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో బుధవారము జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ మేరకు సుమారు కోటి రూపాయల వరకు బకాయిలు చెల్లించవలసి ఉందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్, రాజేందర్, కమలాకర్, బాలయ్య, బాలమల్లు, చంద్ర శంకర్ పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం, జాతీయ జెండాను ఆవిష్కరించిన

## ముహమ్మద్ షబ్బీర్ అలీ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జిల్లాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ముహమ్మద్ షబ్బీర్ అలీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ప్రసంగిస్తూ పోరాట తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు విచ్చేసిన తెలంగాణ యోధులకు,ప్రజాప్రతినిధులకు,జిల్లా ప్రజలకు,పాత్రికేయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.చరిత్రలో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై 78 వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న ఈ శుభతరుణంలో జాతీయ పతాకావిష్కరణ వేడుకలు జిల్లా అంతటా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని,నిజాం పాలనకు ముగింపు జరిగి,ప్రజాస్వామ్య పాలనకు ఆరంభం జరిగిందన్నారు.ప్రజాపాలనలో ప్రజలే ప్రభుత్వానికి మూలం అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కోసం అనేక సంస్కరణలు ప్రారంభమయ్యాయని చెప్పారు.ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి ప్రజా పాలనలో మహాలక్ష్మి,గృహజ్యోతి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు వంటి గ్యారంటీల ప్రజానుకూల పథకాలు,పారదర్శకత,సమగ్ర పాలనపై దృష్టి సారించటంతో అభివృద్ధి దిశగా తెలంగాణ ముందుకు సాగుతుందన్నారు.గ్రామ పంచాయతీలు,మునిసిపాల్టీలు,స్థానిక సంస్థల ద్వారా ప్రజల ప్రత్యక్ష పాలన,గ్రామ సభలు,వార్డు సభల ద్వారా ప్రజల అభిప్రాయాలకి ప్రాధాన్యం,మహిళా సాధికారత,యువత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.తెలంగాణ అన్ని వర్గాల ప్రజల కోసం సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.దేశభక్తి,సమాజ సేవ పట్ల ప్రతి ఒక్కరికి నిబద్ధత అవసరం అన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతగా పని చేయాలనీ ఈ సందర్భంగా పిలుపునిస్తున్నానని చెప్పారు.జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు.ఈ నెల 11 న జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు గారి చేతులమీదుగా ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతివనం,ఇందిరమ్మ నమూనా ఇల్లు,లబ్దిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం,ఇళ్ల మంజూరు పత్రాలు,నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు.సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2035' నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా,2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్యమన్నారు.ఇది కేవలం ప్రణాళిక కాదు.ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం అన్నారు.ఆదిలాబాద్ జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలు,అధికారులు,ప్రజాప్రతినిధులు,సమాచార శాఖ సిబ్బంది,పాత్రికేయ మిత్రులు అందరికి ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న అందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి జై హింద్ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

### పిడిపిఎస్ విధానాన్ని ఆదిలాబాద్ లో

# అమలు చేయవద్దు

**అమెరికా మక్కల దిగుమతిని కూడా నిలిపివేయాలి**

**బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భోడ్డు గంగారెడ్డి**

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 17 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అదిలాబాద్ జిల్లా పత్తి రైతాంగం పై శరగాతం విధించిందని, దీనివల్ల పత్తి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోతారని వ్యవసాయం దెబ్బతింటుందని పేర్కొన్నారు బోథ్ మండలంలోవర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలిస్తూ ములిగే నక్క పై తాటి పండు పడ్డట్టుగా యూరియా కొరత, వర్షాకాలం ప్రారంభంలో అనావృష్టి, పంట పూతాకాయ దశలో అతివృష్టి వల్ల, వరదల వల్ల రైతాంగం నష్టంలో ఉన్న సమయంలో విదేశీ పత్తి దిగుమతి సుంకాన్ని ఎత్తివేసి దేశీయ పత్తికి గిరాకీ లేకుండా చేయడం రైతాంగం నడ్డి విరవడమే అవుతుందని తెలియజేశారు అదిలాబాద్ జిల్లాలో పీఎం ఆశా పథకం కింద పిడిపిఎస్ విధానం ద్వారా కొనుగోలు చేపట్టడం వెనుకబడిన జిల్లాలో పంట రిజిస్ట్రేషన్, పారదర్శక వేలం, ప్రత్యక్ష చెల్లింపులు సాధ్యం కాక రైతుల నష్టపోయే ప్రమాదం ఉంది కావున ఈ విధానాన్ని ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టకుండా ఉండాలని రైతు సంఘం తరపున డిమాండ్ చేశారు అమెరికాకు తలొగ్గి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన మోడీ ప్రభుత్వం, ప్రస్తుతం సీజన్లో అధికంగా సాగుతున్న మక్కా (మొక్కజొన్న) దిగుమతులను కూడా చేసుకోవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, ఆత్మ డైరెక్టర్ మడావి గంగారం, యువజన కాంగ్రెస్ మండల ఉపఅధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజశేఖర్, అచ్చుతానంద రెడ్డి, గోజల భోజ రెడ్డి, సుదర్శన్, స్వామి పలువురు రైతులు పాల్గొన్నారు



### తెలంగాణ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 17 బజార్ హత్నూర్ బోథ్**



1948 లో నిజాం నిరంకుశ పాలనకు స్వస్తి పలికి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలినమైన రోజును తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్న సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెప్టెంబరు 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటిస్తూ 2022 సెప్టెంబరు 16, 17, 18 తేదీలలో మూడు రోజులపాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలనూ, 2023 సెప్టెంబరు 16, 17, 18 తేదీలలో ముగింపు వేడుకలనూ ఘనంగా నిర్వహించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### బోథ్ నియోజకవర్గం బీటీ కొరకు మొత్తం రూ. 9కోట్ల 61 లక్షలు మంజూరు ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 17 బజార్ హత్నూర్**

బోథ్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ఎన్ని కష్టాలైన ప్రజల శ్రేయస్సే ముఖ్యమని భావించి ప్రజల ఆశీర్వాదంతో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన నుంచి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రతిపక్షంలో ఉన్న కూడా నేరడిగొండ నుంచి బోథ్ వరకు రూ. 5 కోట్ల 21 లక్షలతో బిటి మరియు గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ శాంతపూర్ కొల్హరి డోంగ్రగవ్ వరకు రూ. 4 కోట్ల 40 లక్షలతో బిటి మంజూరు చేసి ప్రజల చిరకాల వాంఛలను తొలగించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరమావధిగా కొనసాగుతానని రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు




# ప్రజా సేవా భవన్ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవ సంబరాలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కంది శ్రీనివాస రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందని అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవాభవన్ ఆవరణలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ సంబరాలలో భాగంగా పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరుతున్నాయని ప్రజలందరూ ప్రజా పాలనను ఆశీర్వదిస్తున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల పంపిణీ,పేదలకు ఉచిత సన్నబియ్యం,రైతు భరోసా,రుణమాఫీ లాంటివి ప్రభుత్వ ప్రజా పాలనకు అద్దం పడతాయన్నారు.కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం వల్లనే మనం ఈనాడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీకి నష్టమని తెలిసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ఆమోదం తెలిపిన త్యాగశీలి తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆకాంక్షలు ఆశయాలకు అనుగుణంగా కలిసి ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,కొండ గంగాధర్,సిడ్మకే ఆనందరావు,గుడిపల్లి నగేష్,మునిగెల నర్సింగ్,బండారి సతీష్,రామ్ కుమార్,జాఫర్ అహ్మద్,ఇమ్రాన్,లోక ప్రవీణ్ రెడ్డి,బండి దేవి దాస్ చారి,సుధాకర్ గౌడ్,బోనగిరి సంటెన్న,ముహమ్మద్ రఫీక్,పత్తి ముజ్జు,అంజద్,అయాజ్,తౌఫిక్,దొగ్గలి రాజేశ్వర్,నిమ్మల ప్రభాకర్,బూర్ల శంకరయ్య,మంచాల మల్లయ్య,రావుల సోమన్న యాదవ్,ఆశన్న,శ్రవణ్ నాయక్,మోర ఆశన్న,అజయ్,శ్రీలేఖ,లత,సోనియా మంథని,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



# అమరచింత లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు వ్యవసాయ కార్యాలయం వద్ద ఏ.ఓ అరవింద్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై హిమబిందు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ సి.హెచ్. నాగరాజు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీ ఓ నరసింహయ్య, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవి కూమర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు జాతీయ జెండాలను ఎగరవేశారు.

# ఇవిఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు వెల్లడించిన కేంద్రెన్నికల సంఘం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17(సమయజ్యోతి):**

ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల ఫోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు- మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలెట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

# యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

## -దేశీయంగా ఉత్పత్తి లేక విదేశాలపై ఆధారపడ్డాం-తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,సెప్టెంబర్17(సమయజ్యోతి):**

యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవడంతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు నెలల పాటు- యూరియా రాక ఆలస్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది -టె-ండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు.తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి వచ్చిందని, ఇది సాధారణ యూరియా కంటే బాగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో రైతులు నానో యూరియాను ప్రత్యామ్నాయంగా అలవాటు- చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పెద్ద ఎత్తున డ్రోన్‌లను కూడా సరఫరా చేయాలని చూస్తున్నామని, అంతేకాకుండా, సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట

## -140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ-ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు

## -ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల-కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**విశాఖపట్నం,సెప్టెంబర్17(సమయజ్యోతి):**



దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశం లో నిర్మలా సీతారామన్ మాట్లా డారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూరనుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగు తుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగ దారులకు అంతిమంగా మేలు జరుగు తుంది.. వన్ నేషన్- వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు-కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు- సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు- బోగస్ వ్యక్తుల చేతుల్లోకి



వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు- ఒప్పుకుం టున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడు తుండటం హాస్యాస్పదంగా ఉంద న్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకు రాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు

# పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

## కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17(సమయజ్యోతి):**

పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

# ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత

## 900మందిని కాపాడిన సహాయక సిబ్బంది

**డెహ్రాడూన్,సెప్టెంబర్17(సమయజ్యోతి):**

ఉత్తరాఖండ్‌లో సోమవారం రాత్రి కురిసిన క్లౌడ్ బరస్ట్ భారీ వర్షాలకు 15 మంది మృతి చెందారు. డెహ్రాడూన్‌లో 13 మంది, పిథోరాఘర్, నైనిటాల్‌లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 15 మంది చనిపోయారని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ విభాగం బుధవారం తెలిపింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల వల్ల రోడ్లు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ వరదల్లో 16 మంది గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్స్‌లో 900 మందిని కాపాడారు. ముగ్గురికి తీవ్ర గాయాలైతే వారిని చికిత్స కోసం ఆసుపపత్రికి తరలించారు. నదుల ప్రవాహంతో డెహ్రాడూన్‌లో ఇళ్లకి నీరు చేరి నివాసితులు ఎన్నో ఇబ్బందులుపడ్డారు. కాగా, మంగళవాం ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో కార్మికులను తీసుకెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ టన్స్ నది మధ్యలో చిక్కుకుంది. నీటి ప్రవాహంతో కొందరు కార్మికులు గల్లంతయ్యారు. ఎనిమిది మంది మృతి చెందారు. వారిలో నలుగురు మహిళలున్నారు. ఆ ఎనిమిది మంది మృతదేహాలను పోలీసులు వెలికితీశారు.

# జార్జియాలో భరతీయులకు అవమానం

## చలిలో వీదుల్లో కూర్చోబెట్టిన అధికారులు

**లండన్,సెప్టెంబర్17(సమయజ్యోతి):**

ఈ వీసాలు, సరైన పత్రాలతో జార్జియాకు వెళ్లిన తమ పట్ల అక్కడి అధికారులు అమానవీయంగా ప్రవర్తించారని ఓ భారతీయ మహిళ ఆరోపించారు. జంతువుల్లా వీధుల్లో కూర్చోబెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్టు నెట్టింట వైరల్‌గా మారింది. ధ్రువీ పటేల్ అనే మహిళ ఈ పోస్టు పెట్టారు. అర్మేనియా లోని సడఖ్లో సరిహద్దు నుంచి జార్జియా లోకి వెళ్తున్న 56 మంది భారతీయులను అక్కడి అధికారులు ఇబ్బందులకు గురి చేశారని ఆమె ఆరోపించారు. తమ వద్ద అన్ని పత్రాలు ఉన్నప్పటికీ, 5 గంటలకు పైగా గడ్డకట్టే చలిలో ఉంచారన్నారు. ఆ సమయంలో ఆహారం ఇవ్వకపోగా, కనీసం టాయిలెట్‌కు వెళ్లేందుకు కూడా అనుమతించలేదని పేర్కొన్నారు. 2 గంటల పాటు- తమ పాస్‌పోర్టులను తీసుకుని జంతువుల్లా ఫుట్‌పాత్‌పై కూర్చోబెట్టారన్నారు. నేరస్థుల్లా తమను వీడియోలు కూడా తీసినట్టు- తెలిపారు. కానీ అధికారులు ప్రవర్తించిన తీరుపై వీడియో తీస్తున్న తమను అడ్డుకున్నట్టు- వివరించారు. పత్రాలను పూర్తిగా పరిశీలించకుండానే వీసాలు తప్పుగా ఉన్నాయని చెప్పారని వెల్లడించారు. భారతీయుల పట్ల జార్జియా అధికారుల తీరు సిగ్గుచేటని, ఆమోద యోగ్యం కాదంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్టుకు ప్రధాని మోడీ , విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ లను ట్యాగ్ చేశారు. ఈ సంఘటనపై మన ప్రభుత్వం స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధ్రువీ పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే కొంతమంది నెటిజన్లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సమస్య చాలా కాలంగా ఉందని, జార్జియా గురించి ఇలాంటి పోస్టులు తాను గతంలో కూడా చూశానని, ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. జార్జియాలో భారతీయుల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉన్నప్పటికీ, ఇంకా మనపౌరులు అక్కడికి ఎందుకు వెళ్తున్నారని మరొకరు ప్రశ్నించారు. ఈ పోస్టుపై భారత విదేశాంగ శాఖ ఇంకా స్పందించలేదు.

# గ్యాంగ్‌స్టర్ ఛోటారాజన్ బెయిల్ రద్దు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17(సమయజ్యోతి):**

గ్యాంగ్‌స్టర్ చోటారాజన్ కు 2001 జయశెట్టి హత్య కేసులో ముంబై హైకోర్టు ఇచ్చిన బెయిలును సుప్రీంకోర్టు బుధవారంనాడు రద్దు చేస్తూ కీలక తీర్పు చెప్పింది. హోటల్ వ్యాపారి జయశెట్టి హత్యకు సంబంధించిన కేసులో గత ఏడాది మేలో ప్రత్యేక కోర్టు చోటా రాజన్‌ను దోషిగా నిర్ధారించింది. జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును ముంబై హైకోర్టులో చోటారాజన్ సవాలు చేశారు. 2024 అక్టోబర్ 23న ముంబై హైకోర్టు చోటారాజన్ విధించిన శిక్షను సస్పెండ్ చేస్తూ బెయిలు మంజూరు చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని సీబీఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన డివిజన్ బెంచ్ దీనిపై విచారణ జరిపింది.



# టీమ్ఇండియా జెర్సీ స్పాన్సర్ల లిస్ట్ విడుదల

భారత్ క్రికెట్ జట్టుకు ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో జెర్సీ స్పాన్సర్?గా ఖరారైంది. అపోలో టైర్స్ జెర్సీ స్పాన్సర్ హక్కులను దక్కించుకుంది. 2028 వరకు భారత్ ఆడే మ్యాచ్‌లకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ వ్యవహరించనున్నట్లు రీసెంట్?గా బీసీసీఐ ప్రకటించింది. ఇందుకోసం ఒక్కో మ్యాచ్‌కు రూ. 4.50 కోట్లను అపోలో టైర్స్ చెల్లించనుంది.ఈ క్రమంలో టీమ్ఇండియాకు తొలిసారి జెర్సీ స్పాన్సర్?షిప్ డీల్ ఎప్పుడు కుదిరిందో మీకు తెలుసా? అసలు భారత క్రికెట్ జట్టు జెర్సీకి తొలి స్పాన్సర్ ఎవరో తెలుసా? అలాగే ఇప్పటిదాకా ఏయే కంపెనీలు జెర్సీ స్పాన్సర్?గా వ్యవహరించాయి. ఎన్నేళ్లు స్పాన్సర్?షిప్ చేశాయి. టీమ్ఇండియాకు ప్రముఖ కంపెనీ ఐటిసి లిమిటెడ్ జెర్సీ స్పాన్సర్?గా వ్యవహరించింది. ఈ కంపెనీయే తొలి స్పాన్సర్ కావడం విశేషం. 1993 నుంచి 2001 వరకు దాదాపు 8ఏళ్లు ఐటిసి లిమిటెడ్ స్పాన్సర్?గా ఉంది. అప్పట్లో టెస్టుకు రూ. 35 లక్షలు, వన్డేకు రూ.32 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యం ఎనిమిదేళ్లు అంటే 2001 వరకు కొనసాగింది. సహారా 2001 జూన్?లో సహారా ఇండియా జెర్సీ స్పాన్సర్?గా ఎంట్రీ ఇచ్చింది. టీమ్ఇండియా జెర్సీపై దాదాపు 12ఏళ్లు సహారా పేరే ఉంది. 2010లో మళ్లీ ఈ స్పాన్సర్?షిప్ భారీ ధరకు రెన్యువల్ అయ్యింది. అంతర్జాతీయ మ్యాచ్‌కు రూ. 3.34 కోట్లు చెల్లించేలా 2010లో అగ్రిమెంట్ కుదిరింది. సహార అసోసియేషన్ సక్సెస్?ఫుల్?గా రన్ అయ్యింది. దీంతోపాటు సహారా ఇండియా సంస్థ ఐపీఎల్?నూ ఎంట్రీ ఇచ్చిది. ఐపీఎల్?లో సహారా కంపెనీ పుణే వారియర్స్ ఇండియా జట్టను సొంతం చేసుకుంది. అయితే %దీజజ×%తో వివాదాల వల్ల 2013లో అగ్రిమెంట్ ముగిసింది. 2014లో స్టార్ ఇండియా అనేక కంపెనీల నుంచి పోటీని ఎదుర్కొని, స్పాన్సర్?షిప్ రైట్స్ పొందింది. ఈ ఒప్పందం ద్వారా %దీజజ×% ద్వైపాక్షిక మ్యాచ్‌కు రూ.1.92 కోట్లు, %×జజ% మ్యాచ్?లకు రూ. 61 లక్షలు సంపాదించింది. ఈ ఒప్పందం 2017లో ముగిసింది. రెన్యూవల్ కూడా కాలేదు. ఒప్పో మొబైల్స్ చైనా స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఒప్పో మొబైల్స్ రూ.1,079 కోట్ల రికార్డు ధరకు ఒప్పందం కుదుర్చుకుంది. %దీజజ×% ద్వైపాక్షిక మ్యాచ్‌లకు రూ.4.61 కోట్లు అలాగే %×జజ% మ్యాచ్‌కు రూ. 1.51 కోట్లు అందుకుంది. అయితే, ఈ అగ్రిమెంట్ కేవలం రెండు సంవత్సరాలకే మార్కెటింగ్ స్ట్రాటజీలో కారణాలు పేర్కొంటు ఒప్పందం నుంచి మధ్యలోనే 2019లో వైదొలిగింది. భారతదేశ ఎడ్యుకేషన్ టెక్ లీడర్ బైజూస్ 2019 మధ్యలో ఎంట్రీ ఇచ్చింది. ఒప్పో కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారమే బైజూస్ కొనసాగింది. ఈ అగ్రిమెంట్ మూడున్నర సంవత్సరాలు కొనసాగింది.

# అఫ్ఘానిస్థాన్‌పై విజయం సాధించిన బంగ్లాదేశ్



ఆసియా కప్ 2025లో భాగంగా గ్రూప్-బిలో అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలుపొందింది. 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్?కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్గాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.టాస్ గెలిచి బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్?కు దిగింది. బ్యాటర్లలో ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్ (52బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేశాడు. సైఫ్ హసన్ (30), తౌహిద్ హృదోయ్ (26), షమీమ్ హుస్సేన్ (11), జాకేర్ అలీ (12ి), నూరుల్ హసన్ (12ి), లిటన్ దాస్ (9) పరుగులు తీశారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో రెండు వికెట్లు, ఒమర్జాయ్ ఒక వికెట్ తీశారు.తర్వాత 155 పరగుల టార్గెట్?తో అఫ్గానిస్థాన్ బరిలోకి దిగింది. రహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (30బీ 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), రషీద్ ఖాన్ (20బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), గుల్బాదిన్ నైబ్ (16), నూర్ అహ్మద్ (14), మహ్మద్ నబీ (15) పరుగులు చేశారు. 146 పరగులకే అఫ్గాన్ ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3, నసూమ్ అహ్మద్, రిషద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాజా విజయంతో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే బంగ్లా గ్రూప్ స్టేజ్?లో అన్ని మ్యాచ్?లు ఆడేసింది. ఇక అఫ్గాన్ రెండు మ్యాచ్?ల్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. అఫ్గాన్ సూపర్ 3కు అర్హత సాధించాలంటే గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్?లో విజయం సాధించాల్సిందే. ఈ మ్యాచ్?లో అఫ్గాన్ నెగ్గితే, బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అదే శ్రీలంక నెగ్గితే అఫ్గాన్ ఇంటి బాట పడుతుంది. తుది జట్లు బంగ్లాదేశ్- తాంజిద్ హసన్ తమీమ్, లిట్టన్ దాస్ (కెప్టెన్, వికెట్ కీపర్), సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ, షమీమ్ హొస్సేన్, నూరుల్ హసన్, నసుమ్ అహ్మద్, రిషాద్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రెహమాన్, తస్కిన్ అహ్మద్ అఫ్గానిస్థాన్- సెడిఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, గజన్?ఫర్, ఫజల్హాక్ ఫరూఖీ

# దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన హార్దిక్ పాండ్యా



టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉన్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా? మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో "మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)" అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్-నటాషా.. "4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము.

# పాకిస్తాన్ ఆసియా కప్ నుంచి వైదొలిగిందా?

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ తర్వాత జరిగిన 'నో హ్యాండ్‌షేక్' వివాదం చివరికి పాకిస్తాన్ టోర్నీ నుంచి వెళ్లిపోయేలా చేస్తోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ఇంకా ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఆసియాకప్ లో భాగంగా యూఏఈతో జరగాల్సిన మ్యాచ్ కు ఆటగాళ్లు హాజరు కాలేదు. హొటళ్లకే పరిమితమయ్యారు. అయితే బహిష్కరించినట్లుగా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. సియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు UAEలో A20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, UAE, ఒమన్, హాంకాం జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ Aలో భారత్, పాకిస్తాన్, UAE, ఒమన్ ఉన్నాయి. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత, భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తోపాటు టీమ్ మొత్తం పాక్ ప్లేయర్లతో హ్యాండ్‌షేక్ చేయకపోవడం వివాదాస్పదమైంది. ఇది ICC కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినట్లు PCB ఆరోపించింది. మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ నే కరచాలనం చేయవద్దన్నారని PCB ఆగ్రహం వ్యక్తం చేసింది. PCB ICCకు ఫార్మల్ కంప్లైంట్ చేసి, పైక్రాఫ్ట్‌ను మొత్తం టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇక్కడే విషయం మరింత తీవ్రమైంది . PCB డిమాండ్‌ను ఆమోదించకపోతే UAEతో గ్రూప్ A మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని స్పష్టం చేసింది. దానికి తగ్గట్లుగానే పాకిస్తాన్ ఆటగాళ్లు స్టేడియానికి రాలేదు. మ్యాచ్ జరగకపోతే UAE సూపర్ 4కు అర్హత సాధిస్తుంది. పాక్ ఎలిమినేట్ అవు తుంది. పాక్ మ్యాచ్ ఆడకపోవడం వల్ల భారీగా ఆర్థిక నష్టానికి గురి కానుంది. ఒక వేళ ఈ గ్రూప్ మ్యాచ్ ఆడితే.. పాకిస్తాన్ యూఏఈ కన్నా బలంగా ఉంది కానుక విజయం సాదించే అవకాశం ఉంది. ఆ తర్వాత మరోసారి పాకిస్తాన్ .. భారత్ తో తలపడాల్సిన పరిస్థితి వస్తుంది. దాన్ని ఎవాయిడ్ చేయడానికైనా బహిష్కరించాల్సిందేనని పాక్ నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది.





## ప్రపంచ నంబర్ వన్ వన్డే
# బ్యాట్స్‌మన్‌గా స్మృతి మంధాన

భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఆమె హాఫ్ సెంచరీతో ఆమె సత్తా చాటింది. మంగళవారం విడుదలైన ఐసీసీ వన్డే మహిళల బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో ఆమె తిరిగి నంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకుంది. ముల్లన్‌పూర్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లోమంధాన 63 బంతుల్లో 58 పరుగులు చేసింది. కానీ ఆమె ఇన్నింగ్స్ తన జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమైంది. ఆస్ట్రేలియా సులభంగా లక్ష్యాన్ని సాధించి 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. సెప్టెంబర్ 30న ప్రారంభమయ్యే మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌నకు ముందు ప్రపంచంలోనే నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచిన మంధాన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తొలి వన్డేలో మంధాన అర్ధ సెంచరీతో ఏడు రేటింగ్ పాయింట్లు సంపాదించింది. దీంతో ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కైవర్-బ్రంట్ క ంటే నాలుగు పాయింట్లు ముందుకు వచ్చింది. ఆమె రెండవ స్థానానికి పడిపోయింది. మంధానకు 735 రేటింగ్ పాయింట్లు ఉండగా, స్కైవర్-బ్రంట్‌కు 731 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. మంధాన తొలిసారిగా 2019లో ప్రపంచ నంబర్ వన్ వన్డేబ్యాట్స్‌మన్‌గా నిలిచింది.ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 64 పరుగులు చేసిన ఓపెనర్ ప్రతీకా రావల్ నాలుగు స్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకోగా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ హర్లీన్ డియోల్ 54 పరుగులతో 43వ స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా తరఫున, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ బెత్ మూనీ 77 పరుగులతో అజేయంగా నిలిచి మూడు స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకోగా, అన్నాబెల్ సదర్లాండ్ (నాలుగు స్థానాలు ఎగబాకి), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (13 స్థానాలు ఎగబాకి) తమ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన మ్యాచ్‌లో అర్ధ సెంచరీలు చేసిన తర్వాత సంయుక్తంగా 25వ స్థానానికి చేరుకున్నారు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కిమ్ గార్త్, స్పిన్నర్ అలానా కింగ్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక్కొక్క స్థానం ఎగబాకి నాలుగు, ఐదవ స్థానాలకు చేరుకున్నారు.

# ఒమన్ తో మ్యాచ్ కు టీమిండియాలో మార్పులు



డిఫెండింగ్ చాంపియన్ భారత్.. ఆసియాకప్ సూపర్-4లో ప్రవేశించిన ఏకైక జట్టుగా ఇప్పటివరకు నిలిచింది. ఇప్పటివరకు టోర్నీలో ఆడిన పాకిస్థాన్, యూఏఈపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. యూఏఈపై తొమ్మిది వికెట్లతో, పాక్ పై ఏడు వికెట్లతో గెలిచి, టోర్నీలో తమ డామినెన్స్ ను చాటింది. ఈక్రమంలో టోర్నీ లీగ్ దశలో ఆఖరి మ్యాచ్ ను ఒమన్ తో ఈనెల 19న ఆడనుంది. ఈ క్రమంలో జట్టు ప్లేయింగ్ లెవన్ లో మార్పులు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. అటు బ్యాటింగ్ తో పాటు ఇటు బౌలింగ్ లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ముఖ్యమైన మ్యాచ్ ల్లో మాత్రమే భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒమన్ తో జరిగే మ్యాచ్ అంత అప్రధాన్యమైనది కావడంతో ఈ మ్యాచ్ లో తనకు రెస్ట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలా జరిగిన పక్షంలో అతని స్థానంలో ఫస్ట్ చాయిస్ పేసర్ గా అర్షదీప్ సింగ్ ఉంటాడనేది నిపుణలు అంచనా. ఇక ఈ మ్యాచ్ లో అర్షదీప్ ఆడితే, అరుదైన రికార్డును తను అందుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్ లో 99 వికెట్లు తీసిన అర్షదీప్ మరో వికెట్ తీస్తే అంతర్జాతీయం వంద టీ20 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. ఈ నేపథ్యంలో తను ఒమన్ పై ఈ ఘనత సాధించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ భారత్ అద్భుత విజయాలు సాధించి, టైటిల్ ఫేవరెట్ పేరుకు న్యాయం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ రెండు మ్యాచ్ ల్లో బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. అయితే సంజూ శాంసన్ స్థానంలో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన శుభమాన్ గిల్ ఆకట్టుకోలేక పోయాడు.

# గుడ్ బ్యా అగ్లీపై ఇళయారాజ కేసు

## కోర్టు ఆదేశాలతో నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగింపు



అగ్రకథానాయకుడు అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించారు. ఈ సినిమా విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు దీన్ని తొలగించినట్లు నెట్‌ఫ్లిక్స్ పేర్కొంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో అజిత్ కుమార్ నటించిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్‌లో ఆదరణ సొంతం చేసుకున్న అనంతరం మే8న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. అయితే ఈ చిత్రంలో అనుమతి లేకుండా తన పాటలను ఉపయోగించారని ఆరోపిస్తూ ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కోర్టులో పిటిషన్ వేశారు. ఇది కాపీరైట్ చట్టానికి విరుద్ధమని, వాటిని తొలగించాలని, పాటలు ఉపయోగించినందుకు తగిన పరిహారం ఇవ్వాలని ఇళయరాజా కోరారు. దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఆయన పాటలను సినిమాలో ప్రదర్శించొద్దంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీ-వల ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి మీడియాతో మాట్లాడుతూ.. తాము విడుదలకు ముందే అన్ని పర్మిషన్లు తీసుకున్నట్లు చెప్పారు.

# మూవీ సెట్‌లో బర్ఫీ దర్శకుడి తీరు బాధించింది

## ఆనాటి అనుభవం పంచుకున్న నటి ఇలియానా

**టాలీవుడ్‌లో ఒక్కప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన గోవా బ్యూటీ- ఇలియానా, తెలుగు సినిమాలకు దూరంగా ఉండి చాలా కాలం అవుతుంది. అనంతరం కోలీవుడ్, బాలీవుడ్‌లలో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, తన విదేశీ ప్రియుడిని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల తల్లిగా కొత్త జీవితం ప్రారంభించింది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగతం, వృత్తిగతం ఇలా అనేక విషయాలను పంచుకుంది. అందులో ముఖ్యమైన అంశం ఆమె తొలి హిందీ చిత్రం బర్ఫీ సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవం. ఇలియానా మాట్లాడుతూ.. ' 'బర్ఫీ' మూవీ సెట్ లో దర్శకుడు అనురాగ్ బసుతో నాకు ఒకసారి ఘర్షణ ఎదురైంది. ఆ రోజు చాలా హ్యాపీగా సెట్‌కి వెళ్లాను. కానీ అప్పటికే బసు సర్ మానసికంగా బాగోలేరు, ఏదో టెన్షన్‌లో ఉన్నారు. నేను వెళ్ళగానే నాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దాంతో నేను షాక్ అయ్యాను. నిజంగా చాలా బాధపడ్డాను. ఆ సమయంలో 'దాదా.. వినండి.. నేను ఈ పాత్రకు సరైన దానిని కాదని మీరు అనుకుంటే.. నా వర్క్ విషయంలో మీరు సంతోషంగా లేకుంటే నేను వెళ్ళిపోతాను. నేను మీ పై దావా వేయబోవడం లేదు. నేను వెళ్తున్నానని చెప్పాను. ఒక దశలో ఏడుస్తూ నిర్మాతకు కాల్ చేయాలనిపించిన సందర్భం కూడా ఉన్నాయి. కానీ తర్వాత పరిస్థితులను అర్థం చేసుకుని, అనురాగ్ బసుతో ఎలాగోలా అడ్జస్ట్ అయి సినిమా పూర్తి చేశా. చివరికి బర్ఫీ చిత్రానికి జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది' అని ఇలియానా పేర్కొంది. క్రియేటివ్ రంగంలో ఎవరికైనా ఏమి నచ్చుతుందో, ఏమి నచ్చదో చెప్పలేం. కానీ ఆ అనుభవం నాకు బలాన్ని ఇచ్చింది అని కాన్ఫిడెంట్‌గా వెల్లడించింది.**



మోడీ జీవితంపై

# బయోపిక్ నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్

మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు.ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ ప్రాజెక్టును



ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.

# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.

# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ



యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ-వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు.తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు- చెప్పారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685